సాక్షి
పార్వతీపురం మన్యం

శుక్రవారం । 27 । జనవరి । 2023



ఆంధ్రా జట్టు ఘనవిజయం

జిల్లా వేదికగా జరిగిన రంజీ క్రికెట్ మ్యాచ్‌లో ఆంధ్రా క్రికెట్ జట్టు అస్సాం జట్టుపై ఇన్నింగ్స్ 95 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.

- 8లో



నేటి నుంచి రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలు

విజయనగరం జిల్లా రాజీవ్ క్రీడా మైదానం వేదికగా శుక్రవారం నుంచి రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలు జరగనున్నవి.

- 8లో

నేడు పరీక్ష పే చర్చ

విజయనగరం ఫూల్‌బాగ్: మనదేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాఠశాల విద్యార్థులనుద్దేశించి నిర్వహించే పరీక్ష పే చర్చా కార్యక్రమం శుక్రవారం ఉదయం 11 గంటలకు వీక్షించేలా జిల్లాలోని అన్ని యాజమాన్యాల ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల హెచ్‌ఎమ్‌లు చర్యలు తీసుకోవాలని డీఈఓ లింగేశ్వరరెడ్డి గురువారం ఓ ప్రకటనలో సూచించారు. కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

న్యూస్‌రీల్

మరియగిరి యాత్రకు ముమ్మర ఏర్పాట్లు

- ప్రారంభమైన త్రిదిన ప్రార్థనలు
- ఈ నెల 30న మేరీమాత ఉత్సవం





మరియగిరి యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఫాదర్ జాన్‌పీటర్, చల్లా దేవిడ్‌లు

వీరఘట్టం: క్రైస్తవుల ఆరాధ్య దేవత, సహాయ మాత మరియమ్మ ఉత్సవం మరియగిరిపై ఈ నెల 30న జరగనుంది. స్వస్థతకు, ప్రశాంతకు, పరిశుద్ధతను ప్రసాదించే మేరీమాత ఉత్సవ నిర్వహణకు ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. ఉత్సవ వాల్‌పోస్టర్లను ఫాదర్ చల్లా డేవిడ్, జాన్‌పీటర్‌లు మరియగిరిపై గురువారం ఆవిష్కరించారు. దివ్యపూజ కోసం ప్రార్థనామందిరాన్ని సుందరంగా అలంకరించారు. శ్రీకాకుళం మేత్రాసనం పీఠాధిపతి రాయిరాల విజయకుమార్ ఆధ్వర్యంలో ప్రార్థనలు సాగనున్నాయి. ఉత్సవానికి ముందుగా త్రిదిన పూజలను ప్రారంభించారు. మూడు రోజుల పాటు కొండపై జపమాల, దివ్వ పూజలు నిర్వహించనున్నామని నిర్వాహకులు తెలిపారు. వీరఘట్టం, చిట్టపుడివలస, సివిని, పార్వతీపురం, బెలగాం, గరుగుబిల్లి, తూడి, పాలకొండ, వంగర, తలవరం, సంకిలి, నవగాం, పాలవలస గురు మండలాల పీఠాధిపతులు త్రిదిన పూజల్లో పాల్గొననున్నారు. 30వ తేదీ ఉదయం ఆర్‌సీఎం చర్చి నుంచి మరియగిరి శిఖరం వరకు మేరీమాత ఉత్సవవిగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకొచ్చి, దివ్యపూజ చేపట్టనున్నారు. ఇప్పటికే ఉత్సవాలకు సంబంధించి కరపత్రాలను పంపిణీ చేశారు. సుమారు 25 వేల మంది భక్తులు హాజరుకానున్నారని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

సరస్వతీ నమస్తుభ్యం..!



ఆలయంలో సామూహిక అక్షరాభ్యాసంలో పాల్గొన్న చిన్నారులు, తల్లిదండ్రులు

విజయనగరం టౌన్: వసంత పంచమి పర్వదినాన విజయనగరం జిల్లా కేంద్రంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో అక్షర మంత్రం మారుమోగింది. వేలాదిమంది చిన్నారులు చదువుల తల్లి సాక్షిగా అక్షరాభ్యాసం చేశారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయం కిక్కిరిసిపోయింది. ధన్వంతరీ, సప్తమేధాగణపతి, లక్ష్మీ భువనేశ్వరీ సహిత జ్ఞాన సరస్వతీ అమ్మవారికి శారదాసేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు చెరుకూరి శ్రీధర్, గుడిశ శ్రీనివాసరావుల నేతృత్వంలో గురువారం వేకువజామునుంచి విశిష్ట పూజలు జరిపారు. ఉదయం 3.30 గంటల నుంచి సుప్రభాతసేవ, 4 గంటలకు ఆరాధన, 5 గంటలకు కుంకుమార్చనలు చేశారు. 6 గంటల నుంచి సాయంత్రం వరకూ గంటకు ఓ బ్యాచ్ చొప్పున సుమారు నాలుగువేల మంది చిన్నారులతో అక్షరాలు దిద్దించారు. ఉదయం నుంచి అమ్మవారిని సుమారు 50వేల మందికి పైగా భక్తులు దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ప్రాంగణంలోనే అల్పాహారం, భోజనం, చిన్నారులకు మంచినీరు, మజ్జిగ, పాలు తదితర వాటిని ఆలయ కమిటీ సమకూర్చింది. ఎక్కడికక్కడ సేవకులు భక్తులకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు చేపట్టారు. వసంతపంచమి సందర్భంగా వచ్చిన భక్తులతో రింగురోడ్డు ప్రాంతమంతా కిక్కిరిసిపోయింది.

న్యాయవ్యవస్థను ముందుకు తీసుకెళ్దాం

- హైకోర్టు జడ్జి, జస్టిస్ కె.మన్మథరావు

విజయనగరం లీగల్: న్యాయవ్యవస్థపై నమ్మకం పెంచుతూ... మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన నైతిక బాధ్యత న్యాయవాదులదేనని హైకోర్టు జడ్జి, జస్టిస్ కె.మన్మథరావు పేర్కొన్నారు. జిల్లా కేంద్రానికి వచ్చిన ఆయన 74వ భారత గణతంత్ర దినోత్సవంలో పాల్గొన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.కళ్యాణచక్రవర్తితో కలిసి జాతీయ జెండాను ఎగురవేసి మహాత్మునికి ఘన నివాళులర్పించారు. అనంతరం జిల్లా న్యాయసేవా సదన్‌లో ఏర్పాటుచేసిన న్యాయవాదుల ఆత్మీయ సత్కారసభలో హైకోర్టు జడ్జి మాట్లాడారు. బాధిత పీడిత ప్రజలు న్యాయవ్యవస్థనే ఆశ్రయించడాన్ని మనందరం గుర్తించాలన్నారు. సామాన్య ప్రజలకు సత్వర న్యాయం అందించగలిగిన నాడే న్యాయవ్యవస్థకు సరైన గుర్తింపు లభిస్తుందన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.కల్యాణ్‌చక్రవర్తి మాట్లాడుతూ నేటి యువతలో దేశభక్తి కొరవడిందన్నారు. హక్కుల కోసం పోరాడే ముందు బాధ్యతలను గుర్తెరగాలని సూచించారు. అనంతరం న్యాయమూర్తులు, న్యాయవాదులు జస్టిస్ మన్మథరావును జ్ఞాపికలు, దుశ్శాలువతో సత్కరించారు.

గుండె నిండుగా గణతంత్ర పండగ



పరేడ్ నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది



జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ నిషాంత్‌కుమార్



గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్, పోలీస్ అధికారులు



సీఆర్‌పీఎఫ్ స్టాల్స్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ నిషాంత్‌కుమార్



డీఆర్‌డీఏ శకటం



వ్యవసాయశాఖ శకటం

- ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవం
- జిల్లా కేంద్రంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన కలెక్టర్ నిషాంత్‌కుమార్
- అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు
- ప్రగతిని ప్రతిబింబించిన వివిధ శాఖల శకటాలు
- విధుల్లో ప్రతిభ చూపినవారికి ప్రశంసాపత్రాలు

పార్వతీపురంటౌన్/ పార్వతీపురం: పార్వతీపురం మన్యం జిల్లాలో 74వ గణతంత్ర వేడుకలు గురువారం వైభవంగా సాగాయి. దేశభక్తి ఉప్పొంగింది. జాతీయ జెండాలు చేతపట్టి యువత సందడి చేశారు. సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. పార్వతీపురం జూనియర్ కళాశాల మైదానంలో కలెక్టర్ నిషాంత్‌కుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖలు తమ ప్రగతిని ప్రతిబింబించేలా ప్రదర్శించిన శకటాలను పరిశీలించారు. జిల్లా ప్రజలకు గణతంత్రదినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన అనంతరం.. నూతనంగా ఏర్పడిన జిల్లాలో సాధించిన ప్రగతిని వివరించారు.

- ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తోంది. జిల్లాలో 188 రైతు భరోసా కేంద్రాల ద్వారా 1.91 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యంగా నిర్ణయించాం. ఇప్పటి వరకు 33,496 మంది రైతుల నుంచి 1.85 లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశాం. ఖరీఫ్, రబీ సీజన్‌లో 26,213 క్వింటాళ్ల విత్తనాలను రైతులకు సరఫరా చేశాం. వైఎస్సార్ రైతు భరోసా, పీఎం కిసాన్ పథకం కింద 2022–23 సంవత్సరంలో 1,39,356 కుటుంబాలకు రూ.158 కోట్లను అందించాం.
- మన్యం జిల్లా ప్రజలకు విద్యాఫలాలు అందించేందుకు కృషి చేస్తున్నాం. బైజూస్ పాఠ్యాంశాలు వినేందుకు వీలుగా ప్రభుత్వ బడుల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు రూ.35 కోట్ల విలువ చేసే 10,973 ట్యాబ్‌లను పంపిణీ చేశాం. 'జగనన్న గోరుముద్ద' కింద రుచికరమైన భోజనం వడ్డిస్తున్నాం. జగనన్న అమ్మఒడి కింద 86,409 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.130 కోట్లు జమచేశాం. 'మనబడి నాడు–నేడు' రెండో విడత కింద 545 పాఠశాలల్లో రూ.145 కోట్లతోను, 14 జూనియర్ కళాశాలల్లో రూ.11కోట్ల వ్యయంతో పనులు జరుగుతున్నాయి. జగనన్న విద్యాదీవెన పథకం కింద 22,584 మంది విద్యార్థులకు రూ.35 కోట్లు, జగనన్న వసతి దీవెన పథకం కింద 19,390 మంది విద్యార్థులకు రూ.19 కోట్లు చెల్లించాం.
- జిల్లాకు వైద్యకళాశాల మంజూరైంది. రూ.600 కోట్ల వ్యయంతో త్వరలో పనులు జరగనున్నవి. పార్వతీపురం, సీతంపేట ఆస్పత్రుల్లో రూ.99 కోట్ల వ్యయంతో ఆధునికీకరణ పనులు పూర్తిచేశాం. రూ.19 కోట్లతో పార్వతీపురంలో అదనపు జిల్లా ఆస్పత్రి అప్‌గ్రేడేషన్ పనులు ప్రగతిలో ఉన్నాయి. సాలూరు, కురుపాం, భద్రగిరి, సీతంపేట సీహెచ్‌సీలను రూ.69 కోట్లతో అభివృద్ధి చేశాం.
- మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద జిల్లాలో 4.84 లక్షల జాబ్ కార్డులు మంజూరు చేశాం. ఈ ఆర్థిక సంవత్సరంలో 2.87 లక్షల మంది వేతనదారులకు 81.17 లక్షల పనిదినాలు కల్పించి వేతనం రూపంలో రూ.160 కోట్లను, మెటీరియల్ కంపోనెంట్ కింద రూ.25 కోట్లు చెల్లించాం.
- అర్హులందరికీ 'నవరత్న' పథకాలు అందుతున్నాయి. వైఎస్సార్ పింఛన్ కానుక కింద 1,28,854 మంది పింఛన్‌దారులకు రూ.35 కోట్లను ప్రతినెలా పంపిణీ చేస్తున్నాం. వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ సున్నా వడ్డీ, వైఎస్సార్ బీమా, జగనన్న తోడు, జగనన్న కాపు నేస్తం, జగనన్న ఈబీసీ నేస్తం తదితర పథకాల కింద ఈ ఏడాది 4.50 లక్షల మంది లబ్ధిదారులకు రూ.444 కోట్ల ఆర్థిక సహాయం అందజేశాం.
- జిల్లాలో గ్రామ సచివాలయాలకు మొత్తం 1,149 భవనాలను రూ.276 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నాం. ఇప్పటికే 214 భవన నిర్మాణాలు పూర్తయ్యాయి. మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయి.
- ప్రకృతి రమణీయత, సుందర ప్రదేశాలతో పార్వతీపురం మన్యం జిల్లా పర్యాటకానికి అనుకూలం. సీతంపేటలో గిరిజన మ్యూజియం, ఆడలి వ్యూ పాయింట్, గుమ్మలక్ష్మీపురం మండలంలో ఎకో టూరిజం వంటి ప్రాజెక్టులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాం.
- విద్యుత్ సమస్య పరిష్కారానికి జగన్నాథపురం వద్ద 33 కేవీ సబ్ స్టేషన్‌ను ప్రతిపాదించాం.
- యువతకు ఉపాధి కల్పనకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాం. జిల్లాలో 6 జాబ్ మేళాలు నిర్వహించి 1,000 మందికి ఉపాధి కల్పించాం. 3 స్కిల్ హబ్ ద్వారా 180 మందికి శిక్షణ ఇస్తున్నాం.
- జిల్లాలో 350 గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా 3,200 మంది ఉద్యోగులు, 5,600 మంది వలంటీర్లతో గడప గడపకు సేవలు అందిస్తున్నాం. సచివాలయాల ద్వారా జిల్లాలో ఇప్పటి వరకు 3.61 లక్షల సేవలు అందించాం.
- జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష పథకం కింద తప్పులు లేని భూముల రికార్డుల తయారీ ప్రక్రియ చురుగ్గా సాగుతోంది. మొదటి విడతలో 102 గ్రామాల్లో రీ సర్వే పూర్తి చేసి 10,500 పట్టాలు పంపిణీ చేశాం. 2వ విడతలో 200 గ్రామాల్లో రీ సర్వే చేయాలని లక్ష్యంగా నిర్ణయించాం.

ఇంటింటికీ తాగునీరు

జిల్లాలోని 2,21,474 గృహాలకు 2024 సంవత్సరం నాటికి సురక్షిత తాగు నీటిని అందించేందుకు కృషిచేస్తున్నాం. జల జీవన్ మిషన్ కింద 2,810 పనులకు రూ.495 కోట్లు మంజూరయ్యాయి. 1,26,940 గృహాలకు కుళాయిల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నాం. పార్వతీపురం, సాలూరు, పాలకొండ మున్సిపాలిటీలలో రక్షిత మంచినీటిని అందించేందుకు ప్రభుత్వం రూ.190 కోట్లను మంజూరు చేసింది.

పేదలందరికీ ఇళ్లు..

పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని 309 జగనన్న కాలనీలు, సొంత స్థలాల్లో 24,740 గృహాలు మంజూరు చేయగా ఇప్పటి వరకు 7,487 గృహాల నిర్మాణం పూర్తయింది. మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయి. జగనన్న కాలనీల్లో రూ.17 కోట్ల వ్యయంతో మౌలిక సదుపాయాల కల్పనకు పనులు మంజూరు చేశాం.

పారిశ్రామిక ప్రగతి ఇలా..

జిల్లాలో పరిశ్రమల ఆవశ్యకత చాలా ఉంది. యువతకు ఉపాధి కల్పనకు, వలసల నివారణకు పారిశ్రామికీకరణ ఉపయోగపడుతుంది. జిల్లా ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు 'సింగిల్ డెస్క్' విధానంలో అందిన దరఖాస్తులలో 62 దరఖాస్తులను ఆమోదించాం. రూ.46 కోట్ల పెట్టుబడులతో పాటు 516 మందికి ఉపాధి కల్పించాం.

మౌలిక వసతులకు పెద్దపీట

జిల్లాలో పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు చేపట్టాం. మూడవ రైల్వే లైన్ పనులు జిల్లాలో 44 కిలో మీటర్ల మేర రూ.460 కోట్లతో సాగుతున్నాయి. జాతీయ రహదారి 130 సీడీ పనులు రూ.560 కోట్ల వ్యయంతో జరుగుతున్నాయి. 53 రహదారి పనులు రూ.219 కోట్లతోను, 7 బ్రిడ్జి పనులు రూ.46 కోట్లతో చేపట్టాం.

ఆకట్టుకున్న శకటాలు, సాంస్కృతిక ప్రదర్శనలు



గణతంత్ర దినోత్సవంలో భాగంగా డీఆర్‌డీఏ, వ్యవసాయం, పోలీస్, ఆరోగ్యం, ఐసీడీఎస్, విద్యాశాఖ, జలవనరుల శాఖలు ప్రదర్శించిన శకటాలు ఆయా శాఖల ప్రగతిని తెలియజేశాయి. డీఆర్‌డీఏ, వ్యవసాయ, పంచాయతీరాజ్–గ్రామీణ నీటిసరఫరా శకటాలు వరుస మూడు బహుమతులను సొంతంచేసుకున్నాయి. పార్వతీపురం డీవీఎంఎం స్కూల్, సీతానగరం కేజీబీవీ, లొంకిగూడ జీటీఎస్‌ఏహెచ్‌ఎస్ స్కూల్, కొమరాడ డా.అంబేడ్కర్ గురుకుల పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో సందడి చేశారు. పిరమిడ్ విన్యాసాలతో ఆకట్టుకున్నారు. వివిధ శాఖలు ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటుచేశాయి. సీఆర్‌పీఎఫ్ 198 బెటాలియన్ ఏర్పాటుచేసిన ఆయుధ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఉద్యోగ విధుల్లో ఉత్తమ ప్రతిభకనబరిచిన అధికారులు, ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఒ.ఆనంద్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సి.విష్ణుచరణ్, ఎమ్మెల్యే అలజంగి జోగారావు, ఏఎస్పీ ఒ.దిలీప్‌కిరణ్, ఆర్డీఓ కె.హేమలత, జిల్లా అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.





చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు

లోకేష్‌ది పాదయాత్ర కాదు..
టీడీపీకి పాడెయాత్ర



విలేకరులతో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం రాజన్నదొర

- అన్ని పార్టీలు కలిసి పాదయాత్రలు చేసినా జగన్‌మోహన్‌రెడ్డి విజయాన్ని ఆపలేరు
- ఆయన అందించిన సంక్షేమ పాలనే గెలిపిస్తుంది
- డిప్యూటీ సీఎం రాజన్నదొర

మెంటాడ: రాష్ట్రంలోని అన్ని పార్టీలు కలిసి పాదయాత్రలు చేసినా ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి గెలుపును ఆపలేరని, చంద్రబాబు తనయుడు లోకేష్ చేస్తున్నది పాదయాత్రకాదని.. టీడీపీకి పాడెయాత్ర అని డిప్యూటీ సీఎం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్నదొర పేర్కొన్నారు. విజయనగరం జిల్లా మెంటాడ మండలంలోని పెదచామాలాపల్లి గ్రామంలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం సాగిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పాలనే మళ్లీ విజయాన్ని అందిస్తోందన్నారు. జీఓ నంబర్–1పై కొంతమంది నాయకులు ఇష్టారీతిలో మాట్లాడడం సబబు కాదన్నారు. 2018లో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు సాలూరులో రోడ్డుపై సమావేశం ఏర్పాటుచేసినప్పుడు ప్రస్తుత విజయనగరం ఎస్పీ దీపికా పాటిల్ ఏఎస్పీగా విధులు నిర్వహిస్తూ రోడ్డుపై జరుగుతున్న సమావేశంలో ఏమి జరిగినా మీదే బాధ్యతంటూ నోటీసు ఇచ్చారని గుర్తుచేశారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్పయాత్ర చేసినప్పుడు షరతులతో కూడిన అనుమతులు ఇచ్చిన విషయం మర్చిపోరాదన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో శాంతి యుతంగా, ఆనందంగా ప్రజల కష్ట సుఖాలు తెలుసుకుని సంకల్పయాత్ర పూర్తిచేసి ప్రజల మనసులను గెల్చుకున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ ఎన్ని యాత్రలు చేసినా గెలవదన్న విషయం అందరికీ తెలుసున్నారు. 14 ఏళ్ల ముఖ్యమంత్రిని, 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఉందని చెప్పుకొస్తున్న చంద్రబాబు, ప్రజలను ఓటేయాలని అడగలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. అధికారులు, పోలీసులను బెదిరించడమే ఆయన లక్ష్యంగా కనిపిస్తోందన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల మంజూరుపై జనసేన నాయకుడు పవన్ కల్యాణ్‌కు కనీస అవగాహన లేదన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మూడున్నరేళ్లలో గిరిజనుల సంక్షేమం కోసం రూ.16వేల కోట్లు ఖర్చుచేయగా, ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్‌ను మరో పదేళ్ల పాటు పొడిగించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఆయన వెంట ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు, పార్టీ నాయకులు రెడ్డి రాజప్పలనాయుడు, రత్నాకర్, రామారావు తదితరులు ఉన్నారు.

ధాన్యం తూకంలో తేడాలుంటే చర్యలు

పార్వతీపురం: జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తూకంలో తేడాలుంటే వెంటనే జిల్లా కంట్రోల్ రూమ్‌కు తెలియజేస్తే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ నిషాంత్ కుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్లాస్టిక్ గోనెసంచి 180 గ్రాములతో కలుపుకొని 40.180 కేజీలు, నార గోనె సంచి అయితే 580 గ్రాములు కలిపి 40.580 కేజీల చొప్పున కొనుగోలు కేంద్రాల్లో తూకం వేయాలని స్పష్టంచేశారు. ఎక్కడైనా అధికంగా ధాన్యం తూస్తే జిల్లా కంట్రోల్ రూమ్: 08963 293037, జిల్లా పౌరసరఫరాల అధికారి 9849 820088, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ 77020 03551 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు.

క్లుప్తంగా

జెడ్పీలో ఘనంగా గణతంత్ర దినోత్సవం



జిల్లా పరిషత్‌లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవంలో జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, అధికారులు

విజయనగరం గంటస్తంభం: జిల్లా పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో 74వ గణతంత్ర దినోత్సవం గురువారం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో ముందుగా సీఈఓ ఎం.అశోక్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించగా.. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, అధికారులు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు వీక్షించిన అనంతరం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ..ఉమ్మడి జిల్లా ప్రజలందరికీ 74వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఒక్కరికి వివిధ సంక్షేమ పథకాలను అందిస్తూ వారి సామాజిక, ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతున్నారని గుర్తు చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీ డిప్యూటీ సీఈఓ రాజకుమార్, డీపీఓ నిర్మలాదేవి జిల్లా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

సైనిక్ స్కూల్లో రిపబ్లిక్ వేడుకలు



జాతీయ జెండాకు వందనం చేస్తున్న ప్రిన్సిపాల్ కులకర్ణి, తదితరులు

విజయనగరం రూరల్: కోరుకొండ సైనిక్ స్కూల్‌లో 74వ గణతంత్ర దిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కల్నల్ అరుణ్ ఎం.కులకర్ణి ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయపతాకావిష్కరణ గావించారు. ముందుగా ఆయన స్మారక స్థూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి యుద్ధవీరులకు నివాళులర్పించారు.అనంతరం 450 మంది ఎన్‌సీసీ క్యాడెట్‌లు పాల్గొన్న సెరిమోనియల్ పరేడ్‌ను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయా తరగతుల్లో డ్రిల్‌లో ఉత్తమంగా నిలిచిన క్యాడెట్‌లకు అవార్డులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

పరిమళించిన మానవత్వం



రంగనాథస్వామి ఆలయంలో వివాహం జరిపిస్తున్న మొయిద సోదరులు

రేగిడి: ఆ వివాహానికి వచ్చినవారందరి కళ్లల్లో ఆనందబాష్పాలు రాలాయి. వధువు మెడలో వరుడు తాళి కడుతున్న సమయంలో అక్కడ ఉన్నవారంతా కల్యాణ కర్తలైన ఇద్దరు అన్నదమ్ములను ఘనంగా ప్రశంసించారు. ఈ అపురూప ఘట్టం మండలంలోని వావిలవలస గ్రామంలో గురువారం జరిగింది. 15 ఏళ్ల క్రితం గ్రామానికి చెందిన కొయ్యాన లక్ష్మి..తన తల్లిదండ్రులైన చిన్నారావు, మంగమ్మలను కోల్పోయింది. ఆమె తోబుట్టువు నాగమణికి వివాహమై అత్తారింటికి వెళ్లిపోయింది. అప్పటినుంచి లక్ష్మికి తామున్నామంటూ భరోసా ఇచ్చిన మిధునం సినీ నిర్మాత మొయిద ఆనందరావు, వైఎస్సార్ సీపీ నాయకులు, గ్రామ సర్పంచ్ మొయిద ప్రసన్నలక్ష్మి, శ్రీనివాసరావులు ఆమె బాగోగుల విషయంలో చేదోడు వాదోడుగా ఉంటూ వచ్చారు. లక్ష్మికి పెళ్లి వయస్సు రావడంతో వివాహం చేయాలని భావించిన తడవుగా అదే గ్రామానికి చెందిన కర్రి శ్రీనివాసరావుతో సంబంధం కుదిర్చారు. మంచి ముహూర్తం కావడంతో గురువారం గ్రామంలోని రంగనాథస్వామి ఆలయంలో వేద మంత్రాల సాక్షిగా ఆ జంటను ఒక్కటి చేసి తమ గొప్ప మనసును చాటుకున్నారు. అంతే కాకుండా పూరింటిలో ఉంటున్న లక్ష్మికి తల్లిదండ్రుల మాదిరిగా అంతా తామై చక్కటి ఇంటిని నిర్మించారు. తనకు తల్లిదండ్రులు లేకపోయినప్పటికీ దేవుడు తన ఇద్దరు అన్నయ్యలు ఇచ్చాడంటూ పెండ్లి కుమార్తె లక్ష్మి మెరిసే కళ్లతో సంతోషం వెలిబుచ్చింది. ఈ కార్యక్రమానికి పంచాయతీ సభ్యులు, గ్రామస్తులు హాజరై అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అనంతరం బంధుమిత్రులకు భోజనాలు ఏర్పాటు చేశారు. గ్రామ పురోహితులు పులఖండం ప్రసాదరావు, పీసపాటి సంపత్‌కుమార్‌ల ఆధ్వర్యంలో ఈ వివాహ వేడుక ఘనంగా జరిగింది.

కోడిగుడ్ల ధరలు

హోల్‌సేల్ ధరలు (100 గుడ్లు)	
విశాఖపట్నం	రూ. 547.00
విజయనగరం	రూ. 547.00
శ్రీకాకుళం	రూ. 551.00

బులియన్

విశాఖపట్నం	
బంగారం(24సి. 10గ్రా.)	54,930–00
బంగారం(22సి. 10గ్రా.)	50,350–00
వెండి (కిలో)	74,500–00

చికెన్

బ్రాయిలర్

లైవ్	డ్రెస్‌డ్	స్కిన్‌లెస్
₹115	₹200	₹ 210

ఉత్తమ సేవకు గుర్తింపు..



అవార్డు అందుకుంటున్న పాలకొండ సబ్‌కలెక్టర్ నూరుల్ కుమీర్



వి.శంకరరావు, ఏపీఓ, ఎస్ఎస్ఏ | ఎస్ ఆర్ హర్షిత, డీఎస్పీ దిశ మహిళా పీఎస్ | ఎ.వీర్రాజు, సీపీఓ, పార్వతీపురం మన్యం | ఎల్. రమేష్, జిల్లా పౌరసంబంధాల అధికారి | ఎస్‌డీవీ రమణ, డీఈఓ, పార్వతీపురం మన్యం | బి.జగన్నాథరావు, డీఎంహెచ్ఓ, పార్వతీపురం మన్యం



యు.సాయికుమార్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి | కె.రామచంద్రరావు, పీడీ డ్వామా పార్వతీపురం మన్యం | ఎం. దేవుళ్లనాయక్, జిల్లా మేనేజర్, సివిల్ సప్లైస్ | ఎ.రఘురాం, పీడీ, హౌసింగ్ | ఎ.మన్మథరావు, జిల్లా ఖజానా అధికారి | యు.ఉమామహేశ్వరరావు, ఏఓ, కలెక్టరేట్ | జి.శ్రీరామ్మూర్తి, సూపరింటెండెంట్, కలెక్టరేట్ | రామకృష్ణ, ఆర్ఐ, | ఎన్. కిరణ్‌కుమార్, సీసీ టు కలెక్టర్ | పి.సత్యనారాయణ, సీఐ ఎల్విన్‌పేట | టీవీఆర్‌కే కుమార్, ఇన్‌స్పెక్టర్(ఆర్)



ఎంవీ గోపాలకృష్ణ, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ | జె.రాజశేఖర్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్సై | ఎన్.ప్రభాకరరావు, ఇన్‌స్పెక్టర్, డీసీఆర్‌బీ | కె.సంధ్య, అగ్రికల్చర్ ఆఫీసర్ | ఆర్. విజయభారతి, అగ్రికల్చర్ ఆఫీసర్ | సీహెచ్ శ్రీనివాసరావు, ఓపెన్ స్కూల్ జిల్లా సమన్వయకర్త | ఎం. శశికుమార్, ఎంవీఐ | మహేంద్రకుమార్, జీసీసీ డివిజనల్ మేనేజర్ | జె.రామప్పలనాయుడు, మున్సిపల్ కమిషనర్ | కె.వెంకటరత్నం, డీఈఈ, ఏపీఈపీడీసీఎల్ | కె.భారతి, డీపీఎం, డీఆర్‌డీఏ

- జిల్లా అధికారులకు అవార్డుల ప్రదానం

పార్వతీపురంటౌన్/పార్వతీపురం: వివిధ ప్రభుత్వ రంగాల్లో పార్వతీపురం మన్యం జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన జిల్లా అధికారులకు అవార్డులు లభించాయి. 74వ గణతంత్రదినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గురువారం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నిషాంత్‌కుమార్ చేతుల మీదుగా పలువురు జిల్లా అధికారులు ప్రశంసాపత్రాలను అందుకున్నారు. అవార్డులు అందుకున్న అధికారుల వివరాలిలా ఉన్నాయి.

నూరుల్ కుమీర్, సబ్‌కలెక్టర్, పాలకొండ, ఎస్ఆర్ హర్షిత, డీఎస్పీ దిశ మహిళా పీఎస్ పి. వీర్రాజు, సీపీఓ, ఎల్. రమేష్, జిల్లా పౌరసంబంధాల అధికారి, ఎస్‌డీవీ రమణ, డీఈఓ డీఎంహెచ్ఓ బి. జగన్నాథరావు, యు.సాయి కుమార్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి, డ్వామా పీడీ కె. రామచంద్రరావు, ఎం. దేవుళ్లనాయక్, జిల్లా మేనేజర్, సివిల్ సప్లైస్, పి.రఘురాం హౌసింగ్ పీడీ, జిల్లా ఖజానా అధికారి ఎ.మన్మథరావు, కలెక్టరేట్ ఏఓ యు. ఉమామహేశ్వరరావు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ జి.శ్రీరామ్మూర్తి, ఆర్ఐ రామకృష్ణ, ఎస్.కిరణ్‌కుమార్, సీసీ టు కలెక్టర్, పి.సత్యనారాయయణ, సీఐ ఎల్విన్‌పేట,టీవీ ఆర్‌కే కుమార్, ఇన్‌స్పెక్టర్(ఆర్), పార్వతీపురం, ఎంవీ గోపాలకృష్ణ, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్, పార్వతీపురం, జె.రాజశేఖర్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్సై, పార్వతీపురం, ఎన్.ప్రభాకరరావు, ఇన్‌స్పెక్టర్, డీసీఆర్‌బీ, కె.సంధ్య, అగ్రికల్చర్ ఆఫీసర్, పాలకొండ, ఆర్.విజయభారతి, అగ్రికల్చర్ ఆఫీసర్, పాలకొండ, ఓపెన్ స్కూల్ జిల్లా సమన్వయ కర్త సీహెచ్ శ్రీనివాసరావు, ఎంఈఐ పార్వతీపురం, ఎం.శశికుమార్, మహేంద్రకుమార్, జీసీసీ డివిజనల్ మేనేజర్, జె.రామప్పలనాయుడు, మున్సిపల్ కమిషనర్, పార్వతీపురం కె.వెంకటరత్నం, డీఈఈ, ఏపీ ఈపీడీసీఎల్, కె. భారతి, డీపీఎం, డీఆర్‌డీఏ వి.శంకరరావు, ఏపీఓ, ఎస్ఎస్ఏలు ఉన్నారు.

ప్రశంసా పత్రాలు అందుకున్న ఇతర అధికారులు

గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ నిషాంత్‌కుమార్ చేతుల మీదుగా పలువురు అధికారులు ప్రశంసాపత్రాలను అందుకున్నారు. ఆయా శాఖల వారీగా వివరాలిలా ఉన్నాయి.

కలెక్టరేట్: ఎ. సురేష్‌కుమార్, జి.భవాని, పి.పద్మ, టి.రామారావు, టి.మార్టిన్, జి.రాఖేష్, కె.కనకరాజు రెవెన్యూ: ఎ.సూర్యనారాయణ, ఎస్.రాజశేఖర్, టీవీ రమణ, ఎన్.నాగరాజు, డి.గుణశేఖర్, వి.రామకృష్ణ, కె.సంతోష్‌కుమార్, కె.సుబ్బలక్ష్మి, బి. శివరామకృష్ణ, పి. గోపాలకృష్ణ, ఎం. చిట్టిబాబు, ఎం.కోటేశ్వరరావు, ఎస్. దిలీప్, ఆర్.నారాయణ, ఎం.సావిత్రి, ఎన్. లక్ష్మినాయుడు, కె.చలపతి, జె. రాములమ్మ, పి. వెంకట్రావు, వి.మణిబాబు, బి.చిన్నందొర, ఎం.చిరంజీవి, కె.శశికుమార్, జి.ప్రసాదరావు, ఎం.సాయిప్రకాష్, బి. కుమార్‌స్వామి, వై.తేజేశ్వరి, పి. బోడమ్మ, ఎం.తిరుపతిరావు, కె.భాగ్యలక్ష్మి, జి.వినోద్, ఎస్.సురేష్, బి.సూర్యప్రకాష్, సీహెచ్ పద్మిని సువర్ణ, ఎం.పూర్ణ, సీహెచ్ భారతమ్మ, ఎ.రాజసూర్యప్రతాప్, శివ్వాం శ్రీనివాసరావు, డి.సూర్యారావు,

క్యాంప్ ఆఫీస్: ఎం.మోహన్, కె.సత్యవతి, జి.సరస్వతి, జి.స్వాతి

పోలీస్‌డిపార్ట్‌మెంట్: పి.సత్యనారాయణ, కె.మురళీధర్, ఎన్‌వీ ప్రభాకరరావు, డి.శ్రీధర్, టీవీఆర్‌కె కుమార్, ఎం.హరికృష్ణ, సీహెచ్‌ప్రసాద్, జె.సీతారాం, ఎంవీ గోపాలకృష్ణ, జె.రాజశేఖర్, ఎస్‌వీ రమణారాజు, వి.పాపారావు, ఎన్.ప్రశాంత్‌కుమార్, టి.శ్రీహరి, ఎ.శ్రీనివాసరావు, జి.శ్యామసుందరరావు, పి.సూర్యకుమారి, టి.వెంకన్న, ఎ.పరమేశ్వరరావు, ఎన్. రమణ, కె.వెంకటరావు, బి.కాశీరాజు, టి.సతీష్‌కుమార్, ఎం.వీరభద్రయ్య, ఎ. శివకుమార్, జీవీఎస్ శివప్రసాద్, వి.కామేశ్వరరావు, కె.మాధవరావు, వి.శంకరరావు, బి.చంద్రశేఖర్, బి.కుమార్‌రాజు, ఎం.హరికృష్ణ, జి. అనిల్‌కుమార్, పి.ఉదయ్‌భాస్కరబాబు, డి.దామోదరరావు, బి.వంతకుమార్, డి.సరస్వతమ్మ, బి.త్రినాథరావు, డి.శ్రీనివాసరావు, వి.అరుణకుమారి, జి. శ్రీరామప్రసాద్, ఎస్.శంకరరావు, వి.దుర్గాప్రసాద్, పి.ఆదిశేషగిరిరావు, ఎ.పండు, కె.కుచేలుడు,

విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్: జి.రామారావు, ఎస్.రమేష్,

ఇంటెలిజెన్స్: పి.కృష్ణమోహన్, పీవీహెచ్ రత్నబాబు, ఎస్.పంచముఖేశ్వరరావు, జైళ్లశాఖ: ఒ.అప్పలనారాయణ, బి.హరిబాబు, సీహెచ్ రమణమ్మ,

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్: టి.గీతారాణి

మెడికల్ అండ్ హెల్త్: జి.హేమలత, ఎం.నవీన్ కుమార్, కె.ఆరుణకుమారి, ఆర్.రవికుమార్, బి.భారతి, వై.సంధ్య, డి.శంకరరావు, పి.ఈశ్వరరావు, ఎం.చిరంజీవి, కేబీఎస్‌డీ ప్రసాద్, ఎం.మణిమాల, కె.శిరీష, జి.విజయ, బీవీ నిర్మల, జి. శ్రీహరిరావు, వి.తులసి, సీహెచ్ ధనుంజరావు, టి.ఉదయకుమార్, ఎ.తులసమ్మ, కె.సరసమ్మ, టి.శంకరరావు, సీహెచ్ రత్నకుమారి, బి.మాధురి, పి.కల్యాణి వ్యవసాయశాఖ: కె.సంధ్య, ఆర్.విజయభారతి, యు.శ్రావణ్‌కుమార్, పి.సాయిమహేష్, పి.సునీల్ కుమార్, ఎం.మధుసూదనరావు, టి.రామారావు, విద్యాశాఖ: సీహెచ్ శ్రీనివాసరావు, డి.మణికంఠ, కృష్ణాజీరావు, వై.శంకరరావు, జి.సూరజ్, కార్మికశాఖ: ఎ.సుందరరావు, పి.రజని, ఐసీడీఎస్: బి.అనంతలక్ష్మి, ఎస్.ఈశ్వరమ్మ, జి. సుభద్ర, పి.వినోద్‌కుమార్, పరిశ్రమలశాఖ: కేవీ రమణమూర్తి, పి.సీతారాం,

గ్రామ పంచాయతీ: పి.దేవకుమార్, కె.సంతోష్‌కుమార్, ఎం.ప్రతాప్, పి.అచ్యుతరావు పి.క్రాంతికుమార్, ఆర్‌డబ్ల్యూఎస్: జి.గౌరీశంకర్

అటవీశాఖ: కె.రామారావు, రాళ్లపల్లి రాంబాబు, జి.శ్రీనివాసరావు

అగ్నిమాపక శాఖ: యు.సుధాకరరావు, కె.దుర్గారావు

ఎస్సీ వెల్ఫేర్: కె.శంకరరావు, పీవీఎం గోపీనాథ్, ఎ.శ్రీనివాసరావు

స్పోర్ట్స్ అథారిటీ: పి.పుష్పనాథ్, ఏపీఎస్ఆర్టీసీ: ఎం.డి జాఫర్, కె.గోవిందరావు, ఫిషరీష్: టి.నాగమణి, ఎస్.శోభన్‌బాబు

సివిల్ సప్లైస్: హెచ్ రమణరావు హరి, ఇ.మల్లేశ్వరరావు, సీహెచ్ ఆచార్యకల్యాణ్, కె.సంతోష్‌కుమార్, రవాణాశాఖ: ఎం.శశికుమార్, జేవీఎస్ఎస్ఎస్ ప్రసాద్, టి.వేణుగోపాలరావు

ఆర్థిక గణాంకాల శాఖ: డి.ఉమామహేశ్వరరావు, డి.వెంకటరమణ

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ: పి.విజయ్‌కుమార్, బి.సత్యవతి

జిల్లాపరిషత్: పి.లక్ష్మీకాంత్, షేక్ మహ్మద్‌అఫీబ్‌జావేద్, పి.రవికుమార్, కె.గీతాంజలి,

మైక్రోఇరిగేషన్: ఎస్.కేశవరావు, ఎస్.వెంకట్రావు

ఐఅండ్‌పీఆర్: ఇ.సూర్యారావు, ట్రైబల్‌వెల్ఫేర్: ఎల్. వెంకట్రావు, ఎ.సుందరి, ఎ.దుర్గాప్రసాదరావు, జీసీసీ: వి.మహేంద్రకుమార్, జె.రామారావు

ఇరిగేషన్: బోను తిరుపతిరావు, పి.శ్రీనివాసరావు,

ల్యాండ్‌సర్వే: కె.చంద్రశేఖరరావు, ఎం.స్వామినాయుడు, బి.సాయికుమార్, బి.నాగరాజు, బి.ఈశ్వరరావు, జె.అపర్ణ, ఎం.బాలచంద్ర, కె.కార్తీక్, టి.పైడిరాజు, జె.సంతోష్‌కుమార్, జి.నాగరాజు, పంచాయతీరాజ్: ఎ.వసంతకుమారి, డి.చంద్రమౌళి, ఆర్.సీత, జి.శ్రీనివాసరావు, పి.జయకుమార్

గ్రౌండ్‌వాటర్: ఎం. శైలజ, డిస్ట్రిక్ కో ఆపరేటివ్ ఆఫీస్: ఎం.చిట్టిబాబు, కె.షర్మిల, అగ్రిమార్కెటింగ్: వై.సుధీర్, ఎం.శ్రీనివాసరావు

పశుసంవర్థక శాఖ: బి.శ్రీనివాసరావు, పి.చైతన్య శంకర్, ఎం.వెంకటి

ఎన్‌జీఆర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ: ఎస్.సరస్వతి, కె.తేజేశ్వరరావు,

హౌసింగ్ కార్పొరేషన్: ఆర్‌వీవీ ప్రసాదబాబు,పి. అనిల్‌కుమార్, పి.జగన్నాథాచారి, ట్రైబల్ వెల్ఫేర్

ఇంజినీరింగ్: బలివాడ సంతోష్‌కుమార్

సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ విభాగం: వి.మధుసూదనరావు, సెరికల్చర్: వి.అవతారం, జె.ఊర్మిళ, ఏపీఎస్ఆర్ఈఐ సొసైటీ: పి.సుప్రియారావు, ఎ.రూపకుమార్

ఐటీడీఏ సీతంపేట: వై.రోసిరెడ్డి, ఎల్.ఉమామహేశ్వరరావు, సీహెచ్ గౌరీనాయుడు, జామి ఉమామహేశ్వరరావు

మున్సిపాల్టీ: జె.రామప్పలనాయుడు, హెచ్ శంకరరావు, టి.అశోక్‌కుమార్, వీఎస్‌వీ కిరణ్, జె.వినయ్‌కుమార్, పీఏవీ ఎస్ఎస్ సంజయ్‌పట్నాయక్

ఏపీఎంఎస్ఐడీసీ: బి.ప్రసన్నకుమార్, ట్రెజరీఅండ్ **అకౌంట్స్:** వై.కామినాయుడు, పి.భువనేశ్వరి, ఎమర్జెన్సీ సర్వీసెస్: గుడివాడ ప్రభాకరరావు, పి.జగదీష్, గరుగుబిల్లి వెంకట్రావు, మిరియాల ప్రసాదరావు, వీరగంగభద్ర గోవిందరావు, దారు ఆనందరావు, పున్నాన దేవి, నిమ్మకాయల రాజకమల్, డొనక చిరంజీవి, బి.గణపతి, వి.అప్పలనాయుడు, జి.అప్పనాయుడు, పి.భాస్కరరావు

కమర్షియల్ టాక్స్: డీవీజీకె సన్యాసిరావు, కె.విజయ్‌కుమార్

ఏపీఈపీడీసీఎల్: కె. వెంకటరత్నం, వి.శ్రీనివాసనాయుడు

హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్: వై.క్రాంతికుమార్, పి.శివకృష్ణ

పీఆర్ఐ శాఖ: పి.సాయిగోపాల్, ఐ.అనంతరావు

పాలకొండ నగరపంచాయతీ: డి.బాపినాయుడు, ఎ.ఇంద్రమోహన్

డీఆర్‌డీఏ: సీహెచ్ తిరుపతి, కె.భారతి, వి.వైకుంఠరావు, కె.రాణిరత్నకుమారి, టి.సురేష్

నేటి నుంచి రాష్ట్ర స్థాయి కబడ్డీ, ఖోఖో పోటీలు

- రాజీవ్ క్రీడామైదానంలో రెండు రోజుల పాటు నిర్వహణ
- పాల్గొననున్న 10 కబడ్డీ జట్లు, 8 ఖోఖో జట్లు



రాష్ట్ర స్థాయి ఆహ్వానపు కబడ్డీ, ఖోఖో పోటీలకు మైదానాలను సిద్ధం చేస్తున్న దృశ్యం

విజయనగరం: జిల్లా కేంద్రం విజయనగరం వేదికగా రెండు రోజుల పాటు జరగనున్న ఆహ్వానపు కబడ్డీ, ఖోఖో పోటీలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. కబడ్డీ, ఖోఖో పితామహుడు స్వర్గీయ వై భగవాన్ దాస్ వద్ద శిక్షణ పొందిన ఖోఖో క్రీడాకారుడు ఎన్ఆర్ఐ కేకే కుమార్ ఆధ్వర్యంలో నగరంలోని రాజీవ్ క్రీడామైదానం వేదికగా ఈ రెండు క్రీడాంశాల్లో పోటీలు జరగనున్నాయి. ఈ పోటీల్లో ఖోఖో క్రీడాంశంలో విజయనగరం, విశాఖ, శ్రీకాకుళం, తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణ, ప్రకాశం, నెల్లూరు జట్లు పాల్గొననుండగా..కబడ్డీలో ఉత్తరాంధ్ర జిల్లాలైన విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాల నుంచి 10 జట్లు ప్రాతినిధ్యం వహించనున్నాయి. ఈ రెండు క్రీడాంశాల్లో విజేతలుగా నిలిచిన మొదటి జట్టు రూ.30వేలు, ద్వితీయ స్థానం దక్కించుకున్న జట్టు రూ.20వేలు, తృతీయ, నాల్గవ స్థానాలు దక్కించుకున్న జట్లుకు రూ.15వేలు చొప్పున నగదు ప్రోత్సాహకాలు బహూకరిస్తామని నిర్వాహకులు ప్రకటించారు. పోటీలను లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో నిర్వహించనుండడంతో జిల్లా ఖోఖో, కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులు ఇప్పటికే మైదానాలు సైతం ఖరారు చేసి సిద్ధం చేశారు. అంతేకాకుండా హాజరవుతున్న క్రీడాకారులకు అవసరమైన భోజన, వసతి సదుపాయాలను కల్పించినట్లు నిర్వాహకులు తెలిపారు.

ఆంధ్రా జట్టు ఘనవిజయం





విజయం సాధించిన ఆంధ్రా జట్టు, (ఇన్‌సెట్లో) మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు సొంతం చేసుకున్న రాయుడు

- అస్సాం జట్టుపై ఇన్నింగ్స్ 95 పరుగుల తేడాతో గెలుపు
- మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన రాయుడు

విజయనగరం: జిల్లా వేదికగా జరిగిన రంజీ క్రికెట్ మ్యాచ్‌లో ఆంధ్రా క్రికెట్ జట్టు ఘన విజయం సాధించింది. డెంకాడ మండలం చింతలవలసలో గల డాక్టర్ పీవీజీ రాజు ఏసీఏ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఆవరణలో మూడు రోజులుగా జరుగుతున్న మ్యాచ్‌లో అస్సాం జట్టుపై ఇన్నింగ్స్ 95 పరుగుల తేడాతో ఆంధ్రా జట్టు గెలుపొందింది. టెస్ట్ మ్యాచ్ తరహాలో నాలుగు రోజుల పాటు జరగాల్సిన మ్యాచ్‌ను అద్భుత ఆల్‌రౌండర్ ప్రతిభతో ఆంధ్రా జట్టు మూడు రోజులకే ముగించగా..రెండు ఇన్నింగ్స్‌ల్లో ఏడు వికెట్లు పడగొట్టిన రాయుడు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. 23 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 62 పరుగుల ఓవర్‌నైట్ స్కోరు వద్ద గురువారం మూడవ రోజు రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించిన అస్సాం జట్టు 54.1 ఓవర్లలో 153 పరుగులకే ఆలౌటైంది. ఆంధ్రా బౌలర్‌లు లలిత్ మోహన్ 40 పరుగులిచ్చి 5 వికెట్లు దక్కించుకోగా..షోయాబ్ మహ్మద్‌ఖాన్ 30 పరుగులిచ్చి 2 వికెట్లు, ఎం రాయుడు 34 పరుగులిచ్చి 2 వికెట్లు చేజిక్కించుకుని అస్సాం బ్యాట్స్‌మెన్‌ను పెవిలియన్ బాట పట్టించారు. దీంతో ఆంధ్రా జట్టు మరో ఇన్నింగ్స్ మిగిలి ఉండగానే 95 పరుగుల తేడాతో విజయం సాధించింది. అంతకుముందు ఆంధ్రా జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 112 ఓవర్లలో 361 పరుగులు చేయగా..అస్సాం జట్టు 37.5 ఓవర్లలో 113 పరుగులు చేశారు.

అనుమానాస్పదరీతిలో కాలిన ఆటో



గొర్లెసీతారాంపురంలో కాలిన ఆటో


బొబ్బిలి రూరల్: మండలంలోని గొర్లెసీతారాంపురం గ్రామంలో బుధవారం అర్ధరాత్రి దాటాక గ్రామానికి చెందిన జలుమూరు సురేష్ ఆటో కాలిపోయింది. గ్రామంలోని ఎస్సీ కాలనీలో సురేష్ ఇంటి ముందర ఆటో పెట్టగా, అర్ధరాత్రి సమయంలో తన పక్కనే ఆటోకాలిపోతుండడం గమనించి,స్థానికులను అప్రమత్తం చేయగా, అప్పటికే ఆటో కాలిపోయింది. ఈమేరకు బాధితుడు సురేష్ పోలీసులకు గురువారం ఫిర్యాదు చేశాడు. ఎవరో కాల్చేసినట్లు ఉందని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఫిర్యాదు మేరకు మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

బొబ్బిలి: ఇటీవల మదర్సా వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన మండలంలోని గున్నతోటవలసకు చెందిన అల్లు శ్రీనివాసరావు(48) విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ బుధవారం అర్ధరాత్రి మృతిచెందాడు. ఈ మేరకు ఎస్ఐ చదలవాడ సత్యనారాయణ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గున్నతోటవలసకు చెందిన అల్లు శ్రీనివాసరావు తన ఆటోలో గ్రామానికి చెందిన మరో ఇద్దరిని తీసుకుని ఈనెల 21న రైల్వేస్టేషన్‌కు వెళ్తుండగా, మదర్సా వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో శ్రీనివాసరావు తీవ్రంగా గాయపడడంతో విశాఖ తరలించారు. మృతునికి భార్య దమయంతి, కుమార్తె, కుమారుడు భావన,మహేష్‌లు ఉన్నారు. మృతదేహానికి విశాఖలో పోస్టుమార్టం నిర్వహించి,కుటుంబసభ్యులకు అప్పగించారు. మృతుడి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసామని ఎస్సై తెలిపారు.

జీఓ 1 రద్దు చేయండి

- సీపీఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ



నిరసన తెలియజేస్తున్న సీపీఎం నాయకులు

విజయనగరం పూల్‌బాగ్: జీఓ 1 రద్దు చేసి రాజ్యాంగాన్ని కాపాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక బాలాజీ జంక్షన్ వద్ద గల అంబేడ్కర్ విగ్రహం ముందు గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత భారత రాజ్యాంగం..ప్రజాస్వామ్య హక్కులపై దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. లౌకిక దేశమైన భారత దేశాన్ని హిందూ దేశంగా మార్చడానికే రాజ్యాంగంపై దాడి జరుగుతోందన్నారు.అందులోభాగంగానే జీఓ 1 తీసుకువచ్చారని ఆరోపించారు. వెంటనే ప్రభుత్వం స్పందించి జీఓ 1 రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు రెడ్డి శంకరరావు, కమిటీ సభ్యులు పి.రమణమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

హస్తకళలను ప్రోత్సహించాలి

- మేయర్ వెంపడాపు విజయలక్ష్మి



చేనేత వస్త్రాలను పరిశీలిస్తున్న మేయర్ విజయలక్ష్మి

విజయనగరం: తెలుగు సంప్రదాయానికి ప్రతిరూపాలైన చేనేత హస్తకళలను ప్రోత్సహించాలని నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి పిలుపునిచ్చారు. పట్టణంలోని లయన్స్ క్లబ్ కల్యాణ మంటపంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు చెందిన కళాకారులు ప్రదర్శించిన చేనేత వస్త్ర ప్రదర్శనను గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరంలో ప్రధాన పాత్ర పోషించిన చేనేత వస్త్రాలు మన దేశానికి గర్వకారణమన్నారు. చేనేత కార్మికులను ప్రోత్సహించడం ద్వారా ప్రాచీన చేనేత కళను బతికించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ప్రదర్శన నిర్వాహకులు మేయర్ విజయలక్ష్మి దంపతులను సత్కరించారు. ప్రదర్శన నిర్వాహకుడు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, ఈ ప్రదర్శనలో అన్ని జిల్లాల వస్త్రాలకు సంబంధించిన స్టాళ్లను ఏర్పాటు చేశామన్నారు. గద్వాల్, ధర్మవరం, పోచంపల్లి, ఉప్పాడ, చీరలు.. మంగళగిరి కాటన్, చీరాల పట్టుచీరలు, డ్రెస్ మెటీరియల్, సిద్దిపేట గొల్లభామ చీరలు, గుంటూరు దుప్పట్లతో పాటు రకరకాల హస్తకాల సామాగ్రిని ఈ ప్రదర్శనలు ఉంచామన్నారు. కార్యక్రమంలో కల్యాణ్, తదితరులు పాల్గొన్నారు.